# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# మాదిరి మదింపు పత్రం
# యూనిట్ పరీక్ష

సమయం : 50 ని॥

విద్యార్థి పేరు : ......................  విషయం : తెలుగు

రోల్ నెంబర్ : ......................  తరగతి : 5వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర- II | వి.ప్ర- III | వి.ప్ర- IV | వి.ప్ర- V | వి.ప్ర- VI | వి.ప్ర- VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

---

## I. "దేశభక్తి" గేయాన్ని వినిపించి, కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.

1. ఈ గేయం దేన్ని గురించి చెబుతుంది?
2. భారత జాతి గౌరవాన్ని మనం ఏ విధంగా నిలపాలి?
3. మీ తల్లిదండ్రులకు మీరు ఎలాంటి సేవ చేస్తారు?

## II. కింది పేరా చదవండి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

సంక్రాంతి పంటల పండుగ. రైతులు పండించిన పంటలు ఇంటికి చేరి ప్రతి ఇల్లు ధాన్యలక్ష్మితో కళకళలాడుతూ ఉంటుంది. పండుగకు నెల రోజుల ముందు నుంచే అంటే ధనుర్మాసం మొదలయినప్పటి నుంచే పండుగ సన్నాహాలు మొదలవుతాయి. ఈ నెల అంతా ప్రతి ఇంటి ముంగిట స్త్రీలు ఉదయాన్నే ఆవు పేడతో కళాపు చల్లి, రంగు రంగుల ముగ్గులు పెట్టి మధ్యలో గొబ్బిళ్ళు పెడతారు. వాటిని బంతి, చేమంతి పూలతో అలంకరిస్తారు".

1. సంకాంత్రిని పంటల పండుగ అని ఎందుకు అంటారు.
2. గొబ్బెమ్మలను ఎలా అలంకరిస్తారు?
3. మీకు ఏ పండుగ అంటే ఇష్టం? దానిని ఎలా జరుపుకుంటారు?

## III కింది ప్రశ్నలకు ఆలోచించి సమాధానాలు రాయండి.

1. కాకి, నక్క కథను సొంత మాటల్లో రాయండి.
2. సంకాంత్రి పండుగ నాటి వినోదాలను వివరించండి.
3. సుమకు స్నేహితులు చేసిన ఉపకారాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

## IV కింది వాక్యాలను చదివి అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

1. కింది పదానికి అర్థాన్ని తెలిపి, సొంత వాక్యం రాయండి.
   1. నిక్కము
2. కింద గీతగీసిన పదాన్ని బహువచనంలోకి మార్చి వాక్యాన్ని రాయండి.
   1. చెట్టు పైన <u>కాకి</u> <u>కూర్చున్నది</u>.
3. కింది వాక్యాన్ని చదవండి. వ్యతిరేక వాక్యంగా మార్చి రాయండి.
   1. శ్రీధర్ హైదరాబాద్ వెళ్ళాడు.

**V కింద ఇచ్చిన గేయ పంక్తులను చదవండి. పంక్తులను పొడిగించి రాయండి.**

భలే భలే మన దేశం
అందమైన మన దేశం
గల గల పారే నదులున్న దేశం
..................................................
..................................................
..................................................

**VI. "ఉపకారం" అనే పాఠంలో ఇస్మాయిల్, సుమకు సహాయపడి ఉపాధ్యాయుల చేత మెప్పుపొందాడు కదా! మీరు ఏఏ పనులు చేస్తే మీ ఉపాధ్యాయులు మెచ్చుకుంటారో రాయండి.**

**VII. . కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.**

అ. కింది పదాలలో నుంచి మరికొన్ని పదాలు నిర్మించవచ్చు. వాటిని రాయండి.

ఉదా।। పాప పుణ్యాలు
పాలు, పాప

1. విజయనగరం
....................................
....................................
....................................

ఆ. కింది పదాలను చదవండి. ఖాళీలలో సరియైన పదంతో పూరించండి. (పాడారు, వెళ్ళారు, పొందారు, వెళ్ళింది, చేశారు, చేసింది).

పావని, పద్మ బడికి .................................... వాళ్ళు బడిలో పాటలు ................. బహుమతులు ............................................ పావని నాట్యం ............................... సాయంత్రం ఇంటికి ................................ రాత్రి భోజనం ........................ హాయిగా నిద్రపోయింది.

ఇ. కింది పేరా చదివి, పట్టిక పూరించండి.

రాము, సోము, రంగ, సునిత, రమ, రహీం డేవిడ్ మంచి మిత్రులు. వారు చక్కగ బడికి వెళ్లారు. అక్కడ మూర్తి సారు చెప్పె పాఠాలు శ్రద్ధగా విని మంచి మార్కులు పొందారు. వాళ్ళ అమ్మ నాన్నలు సంతోషించారు.

| నామవాచకం | సర్వనామం | విశేషణం | క్రియ |
|---|---|---|---|
| | | | |